**GOKULA KRISNHA COLLEGE OF ENGINEERING**

Behind RTC Depot, Sullurpet, Nellore Dist., (A.P) 524 121

**DEPARTMENT OF COMPUTER SCIENCE AND ENGINEERING**

Workshop on

**AMAZON WEB SERVICES (AWS)**

Resource Person

Mr Ch. Satya Prasad

IIHT, Visakhapatnam

Date : 18th & 19th April 2022

Organized by

**IQAC & Dept. of CSE**

---

ABN ఆంధ్రజ్యోతి

## గోకులకృష్ణ కళాశాలలో అమెజాన్ వెబ్ సర్వీసెస్‌పై సదస్సు

**సూళ్లూరుపేట:** సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు అమెజాన్ వెబ్ సర్వీసెస్‌పై జాతీయ శిక్షణా సదస్సు నిర్వహించారు. ఈ వర్క్‌షాపు ద్వారా అమెజాన్ వెబ్ సర్వీసెస్‌లో ఉపాధి అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఈ సదస్సుకు సీహెచ్ సత్యప్రసాద్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. కళాశాల చైర్మన్ బ్రహ్మయ్య, సీఈవో డాక్టర్ విజయకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సురేష్, డాక్టర్ పద్మావతి, జ్ఞానప్రియ, గుర్రం మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 20/04/2022 EditionName : TIRUPATI(TIRUPATI DISTRICT) PageNo : 10

---

ఈనాడు

epaper.eenadu.net

## వెబ్ సర్వీసెస్‌పై శిక్షణ

**సూళ్లూరుపేట:** గోకులకృష్ణ ఇంజినీరింగ్ కళాశాలలో అమెజాన్ వెబ్ సర్వీసెస్‌పై రెండు రోజులపాటు జరిగిన జాతీయ శిక్షణ సదస్సు మంగళవారం ముగిసింది. కళాశాల చైర్మన్ బ్రహ్మయ్య, సీఈవో డా.విజయకృష్ణ రాపాక, ప్రిన్సిపల్ డా.సురేష్, రిసోర్స్ పర్సన్ సత్యప్రసాద్ పాల్గొన్నారు.

Date : 20/04/2022

EditionName : ANDHRA PRADESH( CHITTOOR., TIRUPATI ) PageNo :

---

## గోకులకృష్ణలో అమెజాన్ వెబ్ సర్వీసెస్‌పై జాతీయ స్థాయి శిక్షణ సదస్సు

**సూళ్లూరుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో అమెజాన్ వెబ్ సర్వీసెస్‌పై రెండురోజులుగా జాతీయ స్థాయి శిక్షణా సదస్సు నిర్వహించారు. విశాఖపట్నంలోని కళాశాలకు సంబంధించి కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగంలో ఈ శిక్షణా సదస్సును చేపట్టారు. ఈ సదస్సుకు సీహెచ్ సత్యప్రసాద్ రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించి అమెజాన్ వెబ్ సర్వీసెస్‌లో ఉద్యోగాలు పొందేందుకు ఎటువంటి మెళకువలు తీసుకోవాలో వివరించారు. మంచి మంచి ప్యాకేజీలతో ప్రస్తుతం అమెజాన్ సంస్థ ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. అనంతరం శిక్షణలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ బ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకృష్ణ, సీఈవో ముచ్చకాల సురేష్, పద్మావతి, జ్ఞానప్రియ, గుర్రం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త Wed, 20 April 2022 https://epaper.vaartha.com/c/67551685

---

## అమెజాన్ వెబ్ సర్వీసెస్‌పై జాతీయ శిక్షణ సదస్సు



**శిక్షణ సదస్సులో ఇస్తున్న పార్టిసిఫికేషన్ సర్టిఫికెట్**

**సూళ్లూరుపేట:** పట్టణంలోని గోకులకృష్ణా ఇంజినీరింగ్ కళాశాలలో అమెజాన్ వెబ్ సర్వీసెస్‌పై రెండు రోజుల జాతీయ శిక్షణ సదస్సును విశాఖపట్నంలోని ఐఐహెచ్‌టీ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ విభాగం మంగళవారం ఘనంగా నిర్వహించింది. సదస్సుకు సత్యప్రసాద్ రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించి శిక్షణనిచ్చారు. ఈ వర్క్‌షాపు ద్వారా విద్యార్థులు అమెజాన్ వెబ్ సర్వీసెస్‌లో ఉద్యోగావకాశాలను తెలుసుకుని మంచి ప్యాకేజీలతో ఎలా స్థిరపడాలో శిక్షణనిచ్చారు. కళాశాల చైర్మన్ బ్రహ్మయ్య, సీఈఓ డాక్టర్ విజయకృష్ణ రాపాక, ప్రిన్సిపాల్ డాక్టర్ ముచ్చకాల సురేష్, విభాగాధిపతులు డాక్టర్ పద్మావతి, జ్ఞానప్రియ, వైస్ ప్రిన్సిపాల్ గుర్రం మనోహర్ పాల్గొన్నారు.

సాక్షి తిరుపతి Wed, 20 April 2022 https://epaper.sakshi.com/c/67551003